## క్లుప్తంగా

### సంతోషిమాత ఆలయంలో పారాయణం



**జనగామ:** జిల్లా కేంద్రం హెడ్ పోస్టాఫీసు ఏరియాలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం పురస్కరించుకుని ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని పారాయణం చేసిన అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

### ఎన్నిక

**దేవరుప్పుల:** బహుజన పెయింటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఉప్పుల సందీప్(దేవరుప్పుల), ప్రధాన కార్యదర్శులుగా జాటోతు నరేష్(ధర్మాపురం), మునిగె మల్లేష్ (పెద్దమడూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చింత కొండయ్య (కామారెడ్డి గూడెం), కోశాధికారిగా దూడల సోమయ్య (రామరాజుపల్లి), ప్రచార కార్యదర్శిగా ఇక్కుర్తి సురేష్ (పెద్దమాడూర్), సలహా దారులుగా జోగు సుదర్శన్, ఇక్కుర్తి రాజు, అజ్మీరా రవి, బర్ల మధు, అంబటి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా భూక్య భాస్కర్, ఉప్పుల బాబు, సాయికుమార్, రోహిత్, గనుపాక పరశురాములు, ఎలిమినేని రామచంద్రు, అజ్మీరా బాలాజీ, రాపాక పరుశరాములు, దుర్గా ప్రసాద్, జాటోత్ సురేశ్ ఎన్నికయ్యారు.

### ఎమ్మెల్యే, ఎంపీని కలిసిన నాయీబ్రాహ్మణులు

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన నాయీబ్రాహ్మణులు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యేలకు, ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. కొలిపాక వేణు, సతీష్, ఐలయ్య, శంకర్, రాజయ్య, రమేష్, రాము, రంజిత్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్యులు**

**జఫర్‌గఢ్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన వరంగల్ లోక్‌సభ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని వారి నివాసంలో మండలానికి చెందిన ఆర్యవైశ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్యను శాలువాలతో పాటు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, రేవూరి రమేష్, అంచూరి యుగేందర్, బజ్జూరి మణికాంత్, గందె సీతారాములు, బొనగిరి శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**కస్తూర్బాలో సమస్యలు పరిష్కరించండి**

**చిల్పూరు:** మండలంలోని రాజవరం గ్రామ సమీపంలో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ హనుమకొండలోని కడియం నివాసంలో వరంగల్ ఎంపీ కావ్యను పలువురు కలిసి విన్నవించారు. ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్‌రెడ్డి నల్ల ఎల్లయ్య, ఎడ్ల యాదగిరి, శ్రీనివాస్, రాజయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.

### వైర్లు అపహరించిన వారిపై చర్య తీసుకోండి

**లింగాలఘణపురం:** బండ్లగూడెంలో ఇందిర జలప్రభలో బోర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లను దొంగిలించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ ట్రాన్స్‌కో డీఈకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు మద్దెల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూముల్లో బోర్లు వేసుకొని వ్యవసాయం చేసుకొనేందుకు సుమారు పది కుటుంబాలు సిద్ధం కాగా విద్యుత్ లైన్ల వైర్లు లేవని, స్థానిక సిబ్బంది ఆ వైర్లను దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకొని తిరిగి ఏర్పాటు చేసి సాగు చేసుకొనేందుకు వీలు కల్పించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మద్దెల నర్సయ్య, అండాలు, చంద్రయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

### బాధ్యతల స్వీకరణ



**బచ్చన్నపేట:** మండల నూతన నాయబ్ తహసీల్దార్‌గా ఫణికిశోర్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఖాసీమ్‌నాయక్ తరిగొప్పుల మండలానికి బదిలీ కాగా హైదరాబాద్‌లో దేవాదాయ శాఖలో పని చేస్తున్న ఫణి కిశోర్ డిటీగా ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న వారు నేరుగా అధికారులను సంప్రదించాలని మధ్య దళారులను ఆశ్రయించొద్దని అన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


జనగామ: యోగా చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి


జనగామ రూరల్: వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో..


జనగామ: యోగా ర్యాలీ


బచ్చన్నపేటలో..


జనగామ: శ్రీసరస్వతి శిశుమందిర్‌లో..

**సాక్షి నెట్‌వర్క్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, యోగాను దినచర్యలో భాగం చేసుకుంటే మానసిక, శారీరక ఒత్తిడులను తట్టుకుని విజయాలను సాధించవచ్చని అన్నారు. అనంతరం యోగాపై అవగాహన కల్పించి యోగా ఆసనాలు వేశారు. ఆయా కార్యక్రమంలో నాయకులు, యోగా మాస్టర్లు, సేవా సమితి సభ్యులు, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


జనగామ: ఎస్‌పీఆర్ స్కూల్‌లో..


జనగామ: సీజేఐటీలో యోగా చేస్తున్న విద్యార్థులు


తరిగొప్పుల: మండలకేంద్రంలో..


దేవరుప్పుల: బాలయేసు హైస్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు


జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో..


జనగామ రూరల్: సెయింట్ మేరీస్ స్కూల్‌లో..


నర్మెటలో..


పాలకుర్తిలో..


చిల్పూరు: మల్కాపూర్‌లో..



కొడకండ్ల: కస్తూర్బాలో..

### 'వేం'ను కలిసిన కేసిరెడ్డి



**జనగామ:** సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని డీసీసీబీ డైరెక్టర్, బొంతగట్టు నాగారం పీఏసీఎస్ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వేంతో మాట్లాడినట్లు ఉపేందర్‌రెడ్డి తెలిపారు.

### కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**తరిగొప్పుల:** ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రికల్చర్ ఇన్వెస్టిమెంట్ ఫండ్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ వకుళాభరణం శ్రీనివాస్ సూచించారు. పథకంలో భాగంగా మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన రైతు మూల మహేశ్‌కు మంజూరైన ట్రాక్టర్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్వెస్టిమెంట్ ఫండ్స్ పథకంలో రైతులకు తక్కువ వడ్డీతో వ్యవసాయ వాహనాలు, పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. సిబ్బంది సనత్, నరేందర్, అమరేందర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి



**లింగాలఘణపురం:** మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు యాకుబ్, ఉపాధ్యక్షుడు మహేందర్, పరశురాములు, నర్సింహులు, సునీల్, అనిల్, నర్సయ్య, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## వేదలో మెగా ఆయుర్వేద వైద్యశిబిరం

**జనగామ:** జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు వేద ఆయుర్వేదిక్-వెల్‌నెస్ హాస్పిటల్‌లో డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు అంజిరెడ్డి, వారాహి హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణుడు, ఎండీ డాక్టర్ వనుకూరి కోటిరెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కార్తీక్ మెడ, కీళ్లనొప్పులు, చర్మ , సైనస్ తదితర జబ్బులకు సంబంధించి 100 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన పేషెంట్లకు ఉచితంగా ఈసీజీ, ఎక్స్‌రే, రక్త పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు యోగా, వాకింగ్‌తో మందు గోలీలు లేని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుని, మితంగా తీసుకోవాలన్నారు. అనంతరం జనగామ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ గురించి వైద్య సిబ్బంది, పేషెంట్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు తనూజ, మౌనిక, థెరపిస్టు వెంకటేష్, కేరళకు చెందిన హారతి, గోపి, శివ, సాయి, రజిత, ఎలేంద్ర, ఉదయ్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్లు

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**స్టేషన్‌ఘన్‌పూర్:** నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆశయాల సాధనకు, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సోషలిజం సాధన కోసం ఏఐఎస్‌బీ (అఖిల భారత విద్యార్థి బ్లాక్) ఉద్యమిస్తుందని ఏఐఎస్‌బీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.రోహిత్ అన్నారు. ఈనెల 25న నిర్వహించనున్న ఏఐఎస్‌బీ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో శుక్రవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీమాన్, హర్షవర్ధన్, రాజు, రణధీర్, రవి, సాయితోపాటు తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు


దేవరుప్పుల: మండల పరిషత్‌లో..


బచ్చన్నపేటలో..


పాలకుర్తిటౌన్: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

## నీట్ పేపర్ లీకేజీ బాధ్యులను శిక్షించాలి

**దేవరుప్పుల:** విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన నీట్ పేపర్ లీకేజీ బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని ఉమ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. దేశంలో అతి ముఖ్యమైన నీట్ పరీక్షల పైన కేంద్ర ప్రభుత్వం చిన్న చూపుతో పర్యవేక్షణ చేయకపోవడం శోచనీయమన్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించలేని ఎన్‌టీఏ సంస్థను సత్వరమే రద్దు చేయాలని, నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

**సీపీఐ ఆధ్వర్యంలో..**

**జనగామ రూరల్:** నీట్ పేపర్ లీకేజీతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లాసహాయ కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయకులు సోమయ్య, వెంకటాద్రి, నాగరాజు, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

## సంక్షిప్త సమాచారం

**క్రీడలతో ఖండాంతర ఖ్యాతి**



**నర్మెట:** క్రీడలు మానసికోల్లాసం, దేహదారుఢ్యంతోపాటు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించి పెడతాయని ఎంఎస్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది చింతల యాదగిరి అన్నారు. స్వగ్రామం హన్మంతాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంద మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించిన ఆయన మాట్లాడారు. చదువుతో పాటు యువత అన్నిరంగాల్లో రాణించినపుడే పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతామని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె. రవిందర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఇట్టబోయిన రాజు, పండుగ రమేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బదిలీలు సహజం**

**తరిగొప్పుల:** ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనం చేసే ఉద్యోగం నిబద్ధతతో చేయాలని ఏపీజీవీబీ మేనేజర్ వకుళాభరణం శ్రీనివాస్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా పరకాల శాఖకు బదిలీపై వెళ్తుండగా బ్యాంకు సిబ్బంది శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఫీల్డ్ ఆఫీసర్స్ నరేందర్, సనత్, అకౌంటెంట్ అరవింద్, సంధ్య, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

**చర్య తీసుకోవాలి**

**నర్మెట:** అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ అమ్మాపురం తురుక వారికుంట రైతులు శుక్రవారం తహసీల్దార్ మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన గంగం పాపిరెడ్డి పొక్లెయినర్, ట్రాక్టర్లు ఉపయోగించి అక్రమంగా కుంటమట్టిని తరలించడంతో కుంటకట్టకు, మత్తడికి ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని, తక్షణం అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై చర్య తీసుకోవడంతోపాటు ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాగా, తహసీల్దార్ ఆదేశాలతో ఆర్ఐ సాయిబాబు సిబ్బందితో కలిసి కుంటను పరిశీలించారు.

**గ్రామాభివృద్ధికి సహకరించాలి**

**తరిగొప్పుల:** ఇంటి, నల్లా పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం అన్నారు. మండలంలోని అబ్దుల్‌నాగారంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో ఇంటింటికి తిరిగి నల్లా, ఇంటి పన్నుల వసూళు చేపట్టారు. గ్రామంలో వంద శాతం పన్నులు వసూళ్లు చేయడానికి కృషి చేస్తానన్నారు.

**ఆర్థికసాయం**

**బచ్చన్నపేట:** పోచన్నపేట గ్రామానికి చెందిన బండ భిక్షపతి ఇటీవల మృతి చెందాడు. కాగా, సామాజిక సేవాకర్త పోతుల రాములుయాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. బుడిగ రామచెంద్రం, కొక్కులకొండ బాబు, వస్పరి నర్సింహులు, వరద చిన్న కొమురయ్య, రేణికుంట బాలరాజు ఉన్నారు.

**కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా భిక్షపతి**

**కొడకండ్ల:** కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన ధర్మారపు భిక్షపతి నియామకమైనాడు. సుదీర్ఘ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఆయన చేసిన సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ ముకేష్‌కుమార్‌గౌడ్ నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని, తన నియామకం కోసం సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలతో పాటు మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**

**లింగాలఘణపురం:** మండలంలోని కుందారం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్‌తో పాటు పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు దారం అశోక్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అనంత రాములు, ఉపాధ్యక్షుడు గౌడిశాల శివరామకృష్ణ, సభ్యులు కిశోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆర్డీఓను కలిసిన శ్రీపతిపల్లి సీలింగ్ భూబాధితులు**



**చిల్పూరు:** మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన సీలింగ్ భూబాధితులు శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్నను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మాలోత్ రాజు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈ విషయంపై ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనకు ఆదేశించిన ప్రకారం పూర్తి స్థాయిలో సర్వే చేయించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలోత్ రాజు, నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు రమేశ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలబోయిన నరేష్, మోతె మహేష్, ఉపేందర్, పల్లపు కనుకయ్య, రజనీకాంత్, కొమురయ్య ఉన్నారు.

**నివాళి**

**పాలకుర్తి:** మండలంలోని మంచుప్పుల గ్రామంలో సీపీఎం నాయకుడు కాసర్ల సోమయ్య (60) మృతి చెందాడు. కాగా, శుక్రవారం సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమ సత్యం, మాసంపల్లి నాగయ్యలు పార్థివదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. మోత్కుపల్లి భిక్షపతి, బాణాల నందు, గోగుల సోమనర్సయ్య, కాకర్ల పద్మ, బాణాల రేణుక, యాకన్న, సోమయ్యలు ఉన్నారు.

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు**

**స్టేషన్‌ఘన్‌పూర్:** మండలంలోని ఛాగల్లు గ్రామంలో కాలినడకన రోడ్డు దాటుతున్న బూర్ల రాజును హోండా షైన్ బైక్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఛాగల్లుకు చెందిన బూర్ల రాజు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో పర్వతగిరి మండలం చౌటుపల్లికి చెందిన బదావత్ రవికుమార్ హోండా షైన్‌బైక్‌పై జనగామ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ వైపు వస్తున్నాడు. కాగా, బైక్ అదుపుతప్పి రాజును ఢీకొట్టగా ఎగిరి రోడ్డుపై పడగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

**పరామర్శ**

**చిల్పూరు:** మండల కేంద్రానికి చెందిన రాజారపు యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు హరీశ్, నారగోని రవిచంద్ర, కలకోల రజనీకుమార్, నారగోని రాజు, శ్రీను ఉన్నారు.

**చిన్నపెండ్యాలలో..**

గ్రామానికి చెందిన మాచర్ల సాయికుమార్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

### తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

**బచ్చన్నపేట:** గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్‌భగీరథ ఈఈ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొడవటూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరును పరిశీలించారు. అలాగే క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ స్టాక్, పైపు లైన్ల లీకేజీ మరమ్మతులు, గ్రీవెన్స్ రిజిస్టర్, కొత్త నల్లా కనెక్షన్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఉన్నాయా లేవా అని సర్వేలను నిర్వహించాలని, ఉన్న నల్లాల ద్వారా తాగునీరు సరిపడా వస్తుందా అన్న వివరాలను తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో చేసిన సర్వేలను పై అధికారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య ల్గొన్నారు.

### కాడెడ్లు, గేదెలు గోశాలకు తరలింపు



**లింగాలఘణపురం:** నవాబుపేట అంగడిలో నుంచి సామర్థ్యానికి మించి కాడెడ్లు, గేదెలను డీసీఎంలలో తరలిస్తుండగా శుక్రవారం పట్టుకొని 20 ఎద్దులు, 10 గేదెలను యాదాద్రి భువనగిరి జిల్లా చల్లూరు గోశాలకు, అదేవిధంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని మరో గోశాలకు తరలించినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. ఒక్కొక్క డీసీఎంలో ఆరు ఎద్దులు, గేదెలను తరలించాల్సి ఉండగా పది వరకు తరలిస్తున్నారని తెలిపారు.